జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 11 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత

- ఏసీపీ వసుంధర యాదవ్




**మధిర ప్రజాజ్యోతి:** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. మధిర మండలం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలపై బుధవారం అవగాహన కార్యక్రమం మధిరలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు

మిగతా 2 లో...



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్ణీత సమయానికి పూర్తి కావాలి

- నాణ్యతలో రాజీ పడొద్దు
- సమస్యలు ఎప్పటికప్పుడు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలి..
- సంబంధిత అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలి
- మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర, ప్రజాజ్యోతి :** మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కింది స్థాయిలో పనిచేసే అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలి.. ఉన్నతాధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను క్వాలిటీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి? నిర్ణీత సమయానికి

మిగతా 2 లో...



## ఈ- కేవైసీ కారణంతో దేశంలో ఎన్ని రేషన్ కార్డులను రద్దు చేశారు

- ఆ వివరాలు, ప్రస్తుతం ఉన్న కార్డుల గణాంకాలు తెలపండి
- 14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం లక్ష్యం, బిడ్ల వివరాలేంటి
- ఆరో విడత మైనింగ్ లీజులు, తెలంగాణలో వీటి పరిధిలోని ఖనిజ గనుల పరిస్థితి ఏంటి
- లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిముబెన్ జయంతి భాయ్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక లబ్దిదారులు బయోమెట్రిక్ ఆధార్ ధ్రువీకరణ (ఈ–కేవైసీ) చేయించుకోలేదనే కారణంతో

మిగతా 2 లో...

## ఖానాపురం పల్లే దవాఖానా ఆకస్మిక తనిఖీ



2 లో...

## పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు
- 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని,వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు

మిగతా 2 లో...

# పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి...)

చర్యలు చేపట్టామని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఈ- కేవైసీ కారణంతో దేశంలో ఎన్ని రేషన్ కార్డులను రద్దు చేశారు

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రాల వారీగా అక్టోబర్ నాటికి రద్దయిన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఉన్న కార్డుల గణాంకాలు తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం ఈ అంశంతో పాటు 14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం లక్ష్యం, బిడ్ల వివరాలు,ఇంకా..ఆరో విడత మైనింగ్ లీజులు, తెలంగాణ రాష్ట్రంలో ఖనిజ గనుల పరిస్థితి తెలపాల్సిందిగా కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జీ.కిషన్ రెడ్డి, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహార,ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బాంభణియా వేర్వేరుగా లిఖితపూర్వక సమాధానాలిచ్చారు.తెలంగాణలో మొత్తం రేషన్ కార్డులు 56,60,367,రద్దయినవి 1,40,947 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫ్ సీఏ) నిబంధనల మేరకే లబ్ధిదారుల గుర్తింపు, జాబితాల నిర్వహణ ఉంటుందని దేశంలో అక్టోబర్ నాటికి గణాంకాల ప్రకారం 20,29,52,938 రేషన్ కార్డులు ఉన్నాయని, తెలంగాణలో 56,60,367 మంది కార్డులు కలిగి ఉన్నారని కేంద్ర, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బాంభణియా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2020 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు 1,40,947 రేషన్ కార్డులు రద్దు అయ్యాయని, అయితే అనర్హులు, చనిపోయిన వ్యక్తుల కార్డులే తొలగించామని, ఈ–కేవైసీ కారణంతో ఎక్కడ కూడా కార్డుల తొలగింపు నమోదు కాలేదని వివరించారు.14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలంలో బిడ్ల సమర్పణకు ఈ నెల 15 వరకు గడువు ఏడాదికి 35.41 మిలియన్ టన్నుల ఉత్పత్తిని అందించే సామర్థ్యం కలిగి ఉండి దేశ వ్యాప్తంగా మొత్తం 41 వాణిజ్య బొగ్గు గనులకు సంబంధించిన వేలం ప్రక్రియ అక్టోబర్ 29న ప్రారంభం కాగా ఇందులో తెలంగాణ నుంచి ఒక గని ఉందని, ఈనెల 15వ తేదీ నాటికి బిడ్ల సమర్పణకు గడువు ముగుస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి రంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్షమని, ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్ టీసీ లిమిటెడ్ ద్వారా ఈ – వేలం నిర్వహిస్తామని తెలిపారు. పర్యావరణ రక్షణ చట్టం 1986, అటవీ సంరక్షణ చట్టం 1980ల ద్వారా జీవవైవిధ్యం, గాలి, నీటి నాణ్యత దెబ్బతినకుండా, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన పునరావస వసతి సౌకర్యాలు కల్పించేలా చూస్తామని పేర్కొన్నారు.తెలంగాణలో వేలానికి రెండు ఖనిజ బ్లాక్ లు ఆరో విడతలో వివిధ రాష్ట్రాల్లో వేలానికి ప్రతిపాదించబడిన ఖనిజ గనుల బ్లాక్ లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పరిధిలో రెండు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.రసాయన మూలకమైన వెనాడియం, ఇంకా టైటానియం,అల్యూమినియం, లేటరైట్ ఖనిజ నిక్షేపాల గనులు ఇందులో ఉన్నాయని, ఖచ్చితమైన ప్రణాళికతో గనుల ప్రభావిత ప్రాంతాల్లో నిర్వాసితులకు లబ్ధి కలిగేలా ముందుకెళతామని వివరించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్ణీత సమయానికి పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి...)

పనులు పూర్తి కావాలంటే ఏ తరహాలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించాల్సిన తీరుపై డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు థర్డ్ పార్టీ ఏజెన్సీతో క్వాలిటీ చెక్ జరగాలని మున్సిపల్ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనుల్లో అలస్యం జరిగితే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటాయని ఆ పరిస్థితి ఏర్పడవద్దని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మధిర మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నూతన భవన నమూనాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ క్రమంలో స్థానికులు మంచి నీరు, వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒకవైపు మరోవైపు వేగంగా నాణ్యతతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ వారి సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మున్సిపల్ వార్డుల వారీగా పరిస్థితిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన నిర్ణయాలు కూడా ఉంటాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# మృతులైన కుటుంబాలకు చేయూత

- ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సహాయం







**వేంసూరు నవంబర్ 10 ప్రజాజ్యోతి** భరణిపాడు గ్రామంలో ఫ్రెండ్షిప్ ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది హాస్పిటల్లో ఇబ్బంది పడుతున్న రోగులకు కూడా వారు సహాయం చేస్తున్నారు ఇలాగా ప్రతి గ్రామంలో చేయాలని వారు ఆశపడుతున్నారు. అలాగే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి యువత కలిసికట్టుగా ముందుండాలని వారు ఒకటిగా నిర్ణయం తీసుకున్నారు

# ఎలక్షన్ సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాల్లో గురువారం నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు స ంబ ంధించిన సామాగ్రి, ఆర్డర్స్ డిస్ట్రిబ్యూషన్ను సంబంధిత అధికారులకు అందజేస్తే కార్యక్రమాన్ని ఎమ్మార్వో ఆఫీసు దగ్గర్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో అత్యవసర వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు ఈ హెల్త్ క్యాంపులో ఎన్నికల బాధ్యతలను నిర్వహించడానికి వచ్చిన సిబ్బందికి అవసరమైన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను ఓఆర్ఎస్ ద్రావణాలను ఎన్నికల నిర్వహణలో పాల్గొనడానికి వచ్చిన సిబ్బందికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేల్ హెల్త్ సూపర్వైజర్ గుర్రాల వెంకటేశ్వర రెడ్డి ఫిమేల్ హెల్త్ సూపర్వైజర్ బేతు స్నేహ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత

(మొదటి పేజీ తరువాయి...)

మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐ రమేష్, రూరల్ ఎస్సై లక్షి భార్గవి పాల్గొన్నారు.

# ఖానాపురం పల్లే దవాఖానా ఆకస్మిక తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు
- ఇమ్యూనైజేషన్ కార్యక్రమం పరిశీలన
- మాతా శిశు సంరక్షణ కార్డు పరిశీలన.
- డ్యూ డేట్ అడిగి తెలుసున్న అధికారి
- వాయిల్ పై వున్న వి.వి.ఎం, వాక్సిన్ క్యారియర్, ఐస్ ప్యాక్ ల పరిశీలన
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి. రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు పట్టణంలోని ఖానాపూర్ హవెలి లోని పల్లే దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఐ.ఎల్.ఆర్ ను పరిశీలించారు. తల్లుల చేతుల్లో వున్న మాతా శిశు సంరక్షణ కార్డు పరిశీలించి డ్యూ డేట్ అడిగి తెలుసున్నారు. పిల్లలకు ఇస్తున్న టీకాలు , వాటి ద్వారా నివారించే వ్యాధుల వివరాలు తెలుసా,ఎవరైనా చెప్తారా అని ప్రశ్నించారు. ఈరోజు పిల్లలకు ఏ ఏ వ్యాక్సిన్లు ఇచ్చారు, వాటి ద్వారా నివారించే వ్యాధులు ఏ.ఎన్.ఎం. ను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్డు మీ వద్దనే వుంటుంది కాబట్టి ఒక్కొక్క పేజీ తిరిగేసి అందులోని విషయాలను చదివి అర్థం చేసుకోవాలని, గర్భిణీ మహిళా మొదటిసారి ఏ.ఎన్.ఎం.ను కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకొని డి.టి.డోస్ తీసుకున్నప్పుడు మీకు ఎం.సి.పి.కార్డు ఇస్తారని, అప్పటి నుండి ప్రసవం అయ్యాకా పుట్టిన పిల్లలు 5 సంవత్సరాల వయసు వచ్చేవరకు ఇచ్చే టీకాల వివరాలు అన్నీ అందులో నమోదు చేస్తామని,మాతా శిశు సంరక్షణ కార్డ్ తో పిల్లలకు భవిష్యత్తులో అనేక ఉపయోగాలు కూడా ఉంటాయని ,కాబట్టి కార్డును భద్రంగా దాచుకోవాలని తెలిపారు.ఏ.ఎన్.ఎం. లు పిల్లలకు టీకాలు ఇస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలని, ప్రతీది కార్డు లో మరియు తమవద్ద వున్న రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని, ఆశ కార్యకర్త ఏ.ఎన్.ఎం. కు ఇమ్యూనైజేషన్ లో సహకరించాలని తెలిపారు. డాక్టర్ కూడా టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలనీ తెలిపారు.వాయిల్ పై వున్న వి.వి.ఎం. ను, వాక్సిన్ క్యారియర్ ను, ఐస్ ప్యాక్ లను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రిజిస్టర్లు, రికార్డులు వెంటవెంటనే ఆన్లైన్, ఆఫ్లైన్ లో కూడా పూర్తిచేయాలనీ,ఇమ్యూనైజేషన్ 100 శాతం పూర్తి చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

# పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ :అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు బలగాలతో చింతకాని మండలం రామకృష్ణపురం,పాతర్లపాడు గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు.ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే..ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు.

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క నీ మర్యాదపూర్వకంగా కలిసిన రామన్నపాలెం నూతన సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం పంచాయతీ చరిత్రలోనే దాదాపు 30 సంవత్సరాలు తరువాత ఏకగ్రీవం కాబడిన నూతన సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఉపసర్పంచ్ నందిగం ప్రభాకర్ రావు బుధవారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కని మధిర క్యాంప్ ఆఫీస్ లో కలిశారు ఈ సందర్భంలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను పరమేశ్వరి బట్టివిక్రమార్క కి తెలియ చేయగా ఆ సమస్యలపై సానుకూలంగా స్పందించిన బట్టి విక్రమార్క ప్రతి సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతన సర్పంచి కి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నందిగం సందీప్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్రాల బాలాజీ రెడ్డి పరిశా వెంకటేశ్వర్లు నూతన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి):** ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని రఘురాం హాస్పిటల్ రోడ్ లో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఇమ్మినేని అనూష (37) ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్ రూమ్ లో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని మృతి చెందినది. భర్త,చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్ ఐ ప్రదీప్ సంఘటన స్థలానికి చేరుకొని, కుటుంబ సభ్యుల సమక్షంలో మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఒక కుమార్తె ఉంది.

## బుగ్గపాడు బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బొడ్డు రోజాలక్ష్మి

- ఆదరించండి ఇంకా అభివృద్ధి చేస్తాను





**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి ):** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ పంచాయ తీలో సర్పంచ్ అభ్యర్థిగా బొడ్డు రోజాలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దామని, నాకు అధిష్టానం,గ్రామస్తులు మేరకు సర్పంచిగా మీకు సేవ చేసే అదృష్టం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీరందరూ నన్ను ఆశీర్వదించి రింగ్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరింత చేరువుగా ఉండి, మెరుగైన సేవలు అందించి, గ్రామ అభివృద్ధికి,ఉత్తమ పంచాయతీకి దోహద చేస్తానని తెలియజేశారు. బుగ్గపాడు గ్రామం కోసం ఉత్తమమైన పాఠశాల నిర్మించామని, గ్రామాన్ని పచ్చల హారంగా మార్చి ప్రజలకు మెరుగైన సేవలు సమకూర్చమని, ముందు ముందు ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలను వేడుకొన్నారు.

## సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి వసుంధర యాదవ్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** నేడు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎర్రుపాలెం మండలంలోని పలు సమిశాత్మకమైన పోలింగ్ కేంద్రాలను వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ బుధవారం సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. ఎర్రిపాలెం ఎస్సై రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండలంలో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

- అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు బలగాలతో బోనకల్ మండలం ఎల్. గోవిందపురం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు.అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి,ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు.నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు.

## డిసెంబర్ 20 లోపు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో తాత్కాలిక పద్ధతిన పని చేయుటకు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్
- ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులలో తాత్కాలిక పద్ధతిన నియామకాలపై పత్రికా ప్రకటన విడుదల
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజ గోపాల్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** డిసెంబర్ 20 లోపు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో తాత్కాలిక పద్ధతిన పని చేయుటకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, పోక్సో కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పరిష్కరించేందుకు మార్చి 2026 వరకు తాత్కాలిక పద్ధతిన స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పని చేసేందుకు అర్హత గల సీనియర్ అసిస్టెంట్ ,ఆఫీస్ సబార్డినేట్ ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,సీనియర్ అసిస్టెంట్ కు నెలకు రూ 22,750 రూపాయలు, ఆఫీస్ సబార్డినేట్ కు నెలకు రూ 15,600 రూపాయలు వేతనం అందించడం జరుగుతుందని అన్నారు.రిటైర్డ్ జ్యుడీషియల్ ఉద్యోగులు,ఇతర అర్హులు కూడా కాంట్రాక్ట్ పద్ధతిన నియామకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.రిటైర్డ్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకునే పక్షంలో వారికి 65 సంవత్సరాలు నిండటానికి వీలు లేదని, తెలంగాణ మినిస్టీరియల్ సర్వీసులలో పదవి విరమణ పొందిన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందని అన్నారు.రిటైర్మెంట్ పొందిన జ్యుడీషియల్ సిబ్బంది దరఖాస్తు చేసుకోని పక్షంలో జనరల్ అభ్యర్థులకు అవకాశం లభిస్తుందని, వీరికి వయసు 18 నుంచి 34 లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఈ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందని అన్నారు.సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ కు ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని, ఓఎస్ పోస్ట్ కు 7 నుంచి 10వ తరగతి వరకు ఏదైనా ఒకటి ఉండాలని, 10 కంటే ఎక్కువ చదివిన వారిని ఎంపిక చేయరని, డ్రైవింగ్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, కుకింగ్ వంటి నైపుణ్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.బయట వారి నుంచి 20 కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే మెరిట్ ప్రకారం షార్ట్ లిస్ట్ చేసి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు డిసెంబర్ 20 సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు అభివృద్ధి పథకాల పోస్టర్ విడుదల: మధుబాబు



**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీ అభ్యర్థి అయిన, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతిని గెలిపించడం ద్వారా గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత,మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు రింగు సెంటర్లో ఆంజనేయస్వామి గుడి వద్ద అభివృద్ధి కార్యక్రమాలను మధుబాబు వాల్ పోస్టర్ విడుదల చేయనున్నారు. కాకర్ల రేవతిని గెలిపిస్తే గ్రామాభివృద్ధి ఎలా ఉంటుందనేది పోస్టర్ ఆవిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గంగారం గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకు లు అభిమానులు విరివిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అర్ధరాత్రి ఆపద వచ్చిన అండగా నిలుస్తా

- **24 గంటలు ప్రజాసేవకు అంకితం చేస్తా**
- **ఉంగరం గుర్తుకు ఓటు వేయండి**
- **నేలపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి అల్వాల లింగయ్య**



**పాలేరు ఆర్.సి డిశంబర్ 10 ప్రజా జ్యోతి:**నేలపట్ల గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి అంకానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా నేలపట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అల్వాల లింగయ్య నేలపట్ల గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నేలపట్ల గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా నేలపట్ల సర్పంచ్ అభ్యర్థి అల్వాల లింగయ్య మాట్లాడుతూ విద్యావంతుడినైన తనను నేలపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని కోరుతూ, తనను నేలపట్ల గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే నేలపట్ల గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నేలపట్ల గ్రామ పంచాయతీ అభ్యర్థి అల్వాల లింగయ్య మాట్లాడుతూ..నేలపట్ల గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే నేలపట్ల గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నేలపట్ల గ్రామపంచాయతీని జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా నిలబెడతానని ఈ సందర్భంగా నేలపట్ల గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు.అదేవిధంగా నేలపట్ల గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే 5 సంవత్సరాలలో కొన్ని హామీ లను అమలు చేసి గ్రామానికి సేవ చేస్తానని తెలిపారు. ఈ హామీలలో మొదటిగా ప్రజల ఆశీర్వాదంతో ఈనెల 14 వ తేదీన జరిగే సర్పంచ్ అభ్యర్థిగా గెలిస్తే నేలపట్ల గ్రామంలో వృద్ధులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయించి అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత చికిత్స అందిస్తానని తెలిపారు.అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ భవనంలో ఆరు నెలలకు ఒకసారి మహిళా డాక్టర్తో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తానన్నారు.గ్రామంలో ప్రధాన చౌరస్తాల లో హైమాస్ లైట్లు, సీసీ కెమెరాలు దాతలు మరియు ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇస్తున్నారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదా రులకు ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్లతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతరత్రా ప్రభుత్వ పథకాలను రాజకీయాలకు అతీతంగా ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తానని తెలి పారు.వీటితోపాటు నేలపట్ల గ్రామంలో పారిశుధ్యం, పచ్చదనం, సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణంతో పాటు,మన గ్రామ చెర్వు ఆక్రమణకు గురికాకుండా నీరు నిల్వ ఉండే విధంగా చూస్తానన్నారు.ప్రభుత్వ సహకారంతో ఎన్నో ప్రత్యేక కార్యక్రమాల తో నేలపట్ల గ్రామాన్ని అందరి సహకారంతో గ్రామస్తులందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముం దుకు తీసుకెళ్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు.

# ఉద్యమ వీరుడు సాయన్న ముదిరాజ్ వర్ధంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం దగ్గర బి సి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములకలపల్లి సంగమేశ్వరావు ఆధ్వర్యంలో బహుజన ఉద్యమ వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమ వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండపై ప్రతిష్ఠించాలని పాలామూర్ జిల్లా లోని సాయన్న జాతర జరుగు ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రభుత్వమే వర్ధంతి ,జయంతి వేడుకలను అధికారికంగా చేపట్టాలి పాలమూర్ జిల్లాకి పండగ సాయన్న పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు ఆ మహనీయుడి చరిత్రను పాఠ్యాంశం గాచేర్చాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి సి ఎఫ్ జిల్లా కన్వీనర్ నర్ల శేషయ్య ముదిరాజ్, మహిళా నాయకురాలు ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి ముఖ్య అతిధులుగా కాశ బోయిన అనంత రాములు, పిట్టల నాగేశ్వరావు, డాక్టర్ శీలం పాపారావు, ముదిరాజ్ అధ్యక్షులు కొప్పర జానకి రాములు ముదిరాజ్ అధ్యక్షులు రావుల హనుమంత రావు, మాట్లాడుతూ పండగ సాయన్న ఆశయ సాధనకు అదర కృషి చేయాలని బహుజన రాజ్యం స్థాపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు వెంకటరమణ, డాక్టర్ బాబు జాన్, పోడకంటి రాంబాబు, లింగన్న బోయిన లక్ష్మణ్,పి స్వర్ణ కుమార్, బచ్చుల పద్మ చారి, దంతాల కేశవులు, యరుకల రమేష్, పడిశ బోయిన రమేష్, నరేందర్ అడ్వకేట్, డాక్టర్ చింతకాయల ఆంజనేయులు, గాయకులు పాగి వెంకన్న, పమ్మి రవి, అనంత గురవయ్య, బద్రి, ముదిరాజ్ యువ నాయకులు దంతాల నరసింహారావు, తిప్పట్ల నరసింహారావు, వెంగంపల్లి సురేష్,నాసబోయిన నరేష్, అశోక్ సింగ్,నాగేశ్వరరావు ,బీసీ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## గోరీలపాడుతండాలో నువ్వా..? నీనా..?

- **గోరీలపాడుతండా ద్విముఖ" పోటీ.!**
- **హోరాహోరిన ఇద్దరి అభ్యర్థుల ప్రచారం.!!**



**పాలేరు ఆర్.సి డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని గోరీలపాడు తండా గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది ఇద్దరికి ఇద్దరు హోరాహోరిన ప్రచార ముమ్మరం చేసి ఎవరు గెలుస్తారో ఎవరు నిలుస్తారో అసలు ఓటర్లకు కూడా అంచనా వేయలేని పరిస్థితుల్లో గ్రామంలో రాజకీయ ప్రచారం జోరు సాగుతున్నది, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరికి ఒకరు గట్టి పోటీలు ప్రచారంలో రువ్వడి చూపిస్తున్నారు. ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో నిలబడడం గమన్హారం. ఒకపక్క మాజీ ఎంపీపీ సతీమణి బాణోతు సరస్వతి శ్రీనివాస్ నాయక్ మరో పక్క కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణోతు లక్ష్మా నాయక్ ... ఒకరికొకరు ఏమాత్రం తీసుకోకుండా ఏ ఒక్కరూ గెలిచిన కొద్ది తేడాతో గెలిచే అవకాశం ఉన్నట్టు, ఎవరు గెలుస్తారని ముందే ఎవరు చెప్పలేని పరిస్థితుల్లో గోరీలపాడు తండాలో వాతావరణం నెలకొంది.దీంతో గోరీలపాడు తండాలో రసవత్తర పోరు జరుగుతుంది.

**గోరీలపాడు తండాలో దూసుకుపోతున్న లక్ష్మా నాయక్**

గోరీలపాడు తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాణోతు లక్ష్మా నాయక్ (లచ్చిరెడ్డి)ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఇంటింటి ప్రచారంలో




భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన లక్ష్మా నాయక్ , గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గోరీలపాడు తండా గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని బాణోతు లక్ష్మా నాయక్ నమ్మకాన్ని వ్యక్తం చేశారు.అభ్యర్థి లక్ష్మా నాయక్ ఉదయం 6 గంటల నుంచే ఇంటింటి ప్రచారం మొదలవుతోంది. టీ తాగి ప్రచారానికి వెళ్తున్నారు. 9 గంటల వరకు తిరిగిన తరువాత బయట నుంచి తెప్పించిన టిఫిన్ లేదంటే పోటీ చేసే అభ్యర్థుల ఇళ్లవద్ద ఉప్మా లేదా ఉగ్గాని వంటి టిఫిన్లు వెంట తిరిగిన వాళ్లకు పెడుతున్నారు. తరువాత మళ్లీ ప్రచారం చేశాక, మధ్యాహ్నం భోజనం చేయిస్తున్నారు. 3 గంటలకు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతు న్నారు. సాయంత్రం 6 గంటలకు మళ్లీ ప్రచారం ప్రారంభి స్తున్నారు. 9 గంటల వరకు ప్రచారం చేశాక, ఇంటికి వెళ్ళేవారికి బోజనాలు ఏర్పాటు చేసి పంపుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం కన్నా సాయంత్రం ప్రచారానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది.

## రాజుపేట ప్రజల ఆదరణ పొందుతున్న కొర్ర రమేష్

- **విజయోత్సవంతో ముందుకు దూసుకువెళ్తున్న కొర్ర రమేష్**
- **పెండింగ్ పనులు పూర్తి చేయిస్తా.**

**పాలేరు ఆర్.సి డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న స్ఫూర్తితో గెలుపు ధీమాతో రాజుపేట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కొర్ర రమేష్ ముందుకు వెళుతున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రాజుపేట గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని రాజుపేట గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులన్నిటిని పూర్తి చేయిస్తానని,రాజుపేట గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాజుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర రమేష్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి పనులు మంత్రి శ్రీనన్న కృషితో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు మండలలో జరుగుతు న్నాయన్నారు. జరుగుతున్న పంచాయ తీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి కొర్ర రమేష్ ఓటర్లను అభ్యర్థించారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే మరో ఐదేళ్లు అభివృద్ధికి రాజుపేట దూరమవు తుందని, గ్రామ ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవా లన్నారు. సర్పంచ్ గా గెలిచిన నెల రోజులకే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని రాజుపేటకి తీసుకొచ్చి పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి చేసే నాయకునికే ప్రజలు పట్టం కట్టాలన్నా రు.



మాయ మాటలు చెప్పే నాయకు లతో మరోసారి మోసపోవద్దన్నారు.